APEPDCL
Eastern Power
Distribution Company of A.P. Ltd
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ
(An ISO 9001-2008 Certified Company)

Corporate Communication W ing
Seethammadhara,Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:dgm_cc@apeasternpower.com

పత్రికాప్రచురణార్థం

# ఏపీఈపీడీసీఎల్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు

గణతంత్ర దినోత్సవ సందేశంలో సీఎండీ అహ్మద్ నదీమ్

ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ (ఏపీఈపీడీసీఎల్) అభివృద్ధి పథంలో పయనిస్తూ జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించిందని సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అహ్మద్ నదీమ్ పేర్కొన్నారు. భారత 62 వ గణతంత్ర దినోత్సవేడుకలు విశాఖపట్నంలోని సంస్థ కార్పొరేట్‌కార్యాలయంలో ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయపాతాకాన్ని సీఎండీ ఆవిష్కరించి సంస్థ విజిలెన్సు పోలీసులు గౌవరవ వందనాన్ని స్వీకరించారు. ఆనంతరం ఆయన తన గణతంత్ర దినోత్సవ సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా సంస్థ అభివృద్ధికి తోడ్పడుతున్న ఉద్యోగులకు, వినియోగదారులకు గణతంత్ర దినోత్సవ శుభాకాక్షలు తెలిపారు. కంపెనీ ప్రారంభంనుంచి ఇప్పటివరకు విశేషమైన అభివృద్ధిసాధించిందని ఆయన అన్నారు. విద్యుత్ పంపిణి ప్రసారనష్టాలను తగ్గించుకోవడంలో కంపెనీ దేశంలోనే రికార్డు సాధించిందని అన్నారు. దేశంలోనే అగ్రిగ్రేటెడ్ ట్రాన్స్‌మిషన్ నష్టాలు తక్కువ కలిగిన ప్రభుత్వరంగ సంస్థగా రికార్డుసృష్టించిందని అన్నారు.విద్యుత్ వినియోగదారులకు అత్యాధునిక సేవలు అందించడంలో సంస్థ ముందుందని అన్నారు.సంస్థ ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ ద్వారావిద్యుత్ బిల్లులు స్వీకరించే విధానానికి విశేషమైన స్పందన వస్తోందని ఆయన తెలిపారు. గతంలో ఆన్‌లైన్ విధానంద్వారా విద్యుత్‌బిల్లులు వసూలులో ఏడాదికి రెండు లక్షల రూపాయలు వసూలు జరిగేదని ఇప్పుడు అది కోటి 25 లక్షల రూపాయలకు పెరిగిందన్నారు.వినియోగదారులు ఎప్పుడైనా విద్యుత్ బిల్లులు చెల్లించడానికి సంస్థ ఏర్పాటుచేసిన ఎనీ టైం పేమెంట్ మెషిన్‌లకు (ఏటీపీ) గతంలో నెలకు 720 మంది వినియోగించు కుంటే ఇప్పుడు వినియోగించే వారి సంఖ్య 35 వేలకు పెరిగిందని తెలిపారు. రాజీవ్ గాంధీ గ్రామీణ విద్యుద్దీకరణ పథకం కింద సంస్థ పరిధిలోని ఐదు జిల్లాల్లో 5.80 లక్షల వినియోగదారులకు విద్యుత్ కనెక్షన్లు జారీచేశామని మరికొన్ని రోజుల్లో 94 వేల మందికి విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని తెలియజేసారు. గ్రామీణ ప్రాంతాల్లో 24 గంటల విద్యుత్ సరఫరాచేయడానికి జిల్లాలో ఒక్కొక్క మండలాన్ని ఎంపికచేసి పథకం అమలుచేయడానికి 23.76 కోట్ల రూపాయలు కేటాయించామని అన్నారు. ఈ పథకం అమలుజరిగితే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధిచెందుతాయని ఆయన ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తగ్గించడానికి, ప్రస్తుతం ఉన్న లైనులపై భారం తగ్గించడానికి 33 కె.వి. ఇంటర్ లింకింగ్ లైనులు సుమారు 25 కోట్ల రూపాయాలతో చేపట్టామని ఆయన చెప్పారు.

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు....

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శ్రీ శారథా కలానికేతన్ విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.దేశభక్తిగీతాలు, పలు వేషదారణలతో పిల్లలు పలువురిని అలరించారు. విశాఖనగారానికి చెందిన హెలెన్ కిల్లర్ బ్లయిండ్ స్కూల్ (అందబాలలు) విద్యార్థులు ప్రదర్శించిన జయో పాఠ పలువురిని రంజింపజేసింది. సాంస్కృతిక ఫోటీల్లో పాల్గొన్నవారికి సీఎండీ అహ్మద్ నదీమ్ జ్ఞాపికలను అందజేసి అభినందించారు.

Dy.General Manager-Corporate Communication,
APEPDCL/Corporate Office/Visakhapatnam.

To
All the Bureau Chiefs/ Staff Reporters,
Print and Electronic Media,
Visakhapatnam.

PNo: CCW/APEPDCL/Issued on Date:26-01-11